క్లుప్తంగా

మున్సిపల్ పాఠశాలలకు వసతులు కల్పించాలి

చీరాల: మున్సిపాలిటీ చట్టం 1965 ప్రకారం పట్టణ పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు తాగునీటి సదుపాయం కల్పించాల్సిన బాధ్యత మున్సిపాలిటీలపై ఉందని ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ నాయకుడు బీ అశోక్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తాము ప్రైడ్ స్కూల్ భవనానికి మున్సిపాలిటీకి రూ.22 లక్షలు చెల్లించాలమన్నారు. ఆ ప్రాంతంలో బోర్లు, ఆర్‌ఓ ప్లాంట్ పెట్టినా మంచినీరు లభ్యం కాకపోవడంతో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, మున్సిపల్ కమిషనర్‌కు అర్జీ దాఖలు చేశామన్నారు. చట్ట ప్రకారం పట్టణంలో అన్ని అనుమతులు ఉన్న ప్రైవేటు పాఠశాలలకు మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయాలని కోరామన్నారు.

గోనుగుంటకు విశ్వకర్మ లెజెండరీ అవార్డు



అవార్డు అందుకుంటున్న సుబ్బారావు

అద్దంకి రూరల్: అద్దంకి పట్టణానికి చెందిన గోసేవకుడు గోనుగుంట సుబ్బారావుకు విశ్వకర్మ లెజెండరీ అవార్డు అందుకున్నారు. సోమవారం విశ్వకర్మ నాలెడ్జ్ 7వ వార్షికోత్సవం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో అందుకున్నట్లు సుబ్బారావు తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులు పీఠాధిపతుల చేత అందుకున్నారు.

జూన్ 3న ఆంజనేయస్వామి విగ్రహావిష్కరణ

పర్చూరు (చినగంజాం): పర్చూరు వై జంక్షన్‌లో 95 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహావిష్కరణ కార్యక్రమం జూన్ 3వ తేదీ జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం కమిటీ సభ్యులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతలపాడు గ్రామానికి చెందిన చిమటా శ్రీనివాసరావు, మాధవి దంపతులు విగ్రహానికి రూ 1.15 కోట్లు విరాళంగా అందించారని తెలిపారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి, త్రిదండి దేవనాథ జీయర్ స్వామి తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో అభయాంజనేయ స్వామి విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు కోట హరిబాబు, రంగిశెట్టి ఆంజనేయులు, కఠారి సురేంద్రబాబు, గడ్డపాటి శ్రీనివాసరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడికి గాయాలు

మార్టూరు: బైక్ అదుపుతప్పి ఓ యువకుడు తీవ్రంగా గాయపడిన ఘటన సోమవారం మార్టూరులో జరిగింది. మార్టూరు 108 సిబ్బంది వివరాల మేరకు.. గుంటూరుకు చెందిన మాధవ అనే యువకుడు బైక్‌పై ఒంగోలు వచ్చి తిరిగి గుంటూరు వెళ్తున్నాడు. జాతీయ రహదారిపై స్థానిక విజయలక్ష్మి కళ్యాణ మండపం ఎదురుగా బైక్ అదుపుతప్పి రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది సురేష్ క్షతగాత్రుడిని మార్టూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

దేశానికే ఆదర్శం వలంటీర్ వ్యవస్థ



పురస్కారాలు అందజేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ చైతన్య



పనులు ప్రారంభిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి కృష్ణచైతన్య

● రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

బల్లికురవ: సీఎం జగన్ మోహన్‌రెడ్డి పారదర్శంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ఏర్పాటు చేసిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. సోమవారం బల్లికురవ, కొప్పరపాడులో జరిగిన వలంటీర్లకు వందనం కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. సేవావజ్ర ఎస్ఎల్ గుడిపాడుకు చెందిన మేదర సారమ్మ, సేవామిత్రకు వల్లాపల్లికి చెందిన పరుసు నవీన్, మందా ప్రేమలత అండిపూడికి చెందిన కిలారీ అరుణ, ఎస్ సెల్ గుడిపాడు కు చెందిన కందుల ప్రభావతి, వేమవరానికి చెందిన పూనాటి శిరీషా సేవామిత్ర, 243 మంది ఎంపిక కాగా సన్మానాలతో పుస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థతో ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు అందుతున్నాయన్నారు. ప్రతిపక్షం చేసే విష ప్రచారాలను ప్రతి ఇంటికి వివరించాలన్నారు. రెండోసారి జగనన్నను సీఎంగా చేయాల్సిన బాధ్యత వలంటీర్‌లపై ఉందన్నారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో సీహెచ్‌కృష్ణ, బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, మండల కొఆప్షన్ సభ్యుడు, షేక్ శ్రీనువలి, ఈవోఆర్డీ జీ. సీతామహాలక్ష్మి, ఏవో కుమారి, పీఆర్ ఏఈ జీ. హనుమంతరావు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

చెరువుల అభివృద్ధితో నీటి నిల్వలు

అద్దంకి: చెరువుల అభివృద్ధితో నీటి నిల్వలు సమృద్ధిగా ఉంటాయని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య అన్నారు. మండలంలోని రామాయపాలెం గ్రామంలో సోమవారం ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా గ్రామ సమీపంలోని చెరువులో చిల్లచెట్ల తొలగింపు, పూడిక తీత పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ వర్షం కురిసిన సమయంలో నీరు వృథాగా పోకుండా చెరువుల్లో నిలుపుకుంటే పశువులు, ఇతర అవసరాలకు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామరాంజనేయరెడ్డి, మండల కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, తిమ్మాయపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు మన్నం శ్రీనివాసరావు, అద్దంకి పట్టణ పార్టీ నాయకుడు కాకాని రాధాకృష్ణమూర్తి, సందిరెడ్డి రమేష్, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కరణం

చీరాల: నియోజకవర్గంలోని వేటపాలెం మండలం కొత్తపేట పంచాయతీ పరిధిలో టీటీడీ కళ్యాణ మండపం రోడ్డు, కుందేరు దగ్గర గల చిల్డ్రన్స్ పార్కుగా ఏర్పాటు చేస్తున్న అభివృద్ధి పనులను సోమవారం ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పరిశీలించారు. పనులను ఆయన స్వయంగా పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అలానే డీఎస్పీ ఆఫీస్ రోడ్డు మార్గంలో రోడ్డుకు ఇరువైపులా అందంగా ఉండేందుకు పచ్చని చెట్లను నాటే కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆయన స్వయంగా ప్రభుత్వ నర్సరీకి వెళ్లి మొక్కలను పరిశీలించారు. ఆయన వెంట శర్మ, బుర్ల సాంబశివరావు, పంచాయతీరాజ్ డీఈ శేషయ్య, ఎలక్ట్రికల్ డీఈ సూర్యప్రకాశరావు, కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో అర్హులకు పథకాలు



సంక్షేమ పథకాలను వివరిస్తున్న కృష్ణచైతన్య

సంతమాగులూరు (అద్దంకి రూరల్): జగనన్న పాలనలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. సోమవారం మండలంలోని కొమ్మాలపాడు గ్రామంలో మూడోరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి అందుతున్న సంక్షేమ పథకాల గురించి తెలుసుకున్నారు. ఆర్థిక సంక్షోభంలో కూడా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగనన్నదేనన్నారు. ప్రతి గ్రామంలో ఇళ్లు లేని పేదలకు నివేశన స్థలాలు అందజేశారన్నారు. ప్రతిపక్షం ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ వైఎస్సార్‌సీపీనే అధికారంలోకి వస్తుందన్నారు. ప్రజలందరూ టీడీపీ చేస్తున్న దుర్మార్గాలను చూడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు, మండల కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పీఎఫ్ చందాదారుల సమస్య పరిష్కారం



సమస్యలను పరిష్కరిస్తున్న అధికారులు

ఇంకొల్లు (చినగంజాం): భవిష్య నిధి కేంద్ర కార్యాలయం ఆదేశానుసారం ఇంకొల్లు ఎస్ఎస్ఎల్ టెక్స్‌టైల్స్ నందు సోమవారం నిధి ఆప్కే నికట్ అనే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంకే వెంకటరావు నోడల్ ఆఫీసర్‌గా వారి సిబ్బంది ఎస్ఎస్ఎల్ టెక్స్‌టైల్స్, పరిసర ప్రాంతంలో ఉన్న ఇతర ప్రావిడెంట్ ఫండ్ చందాదారులందరి సమస్యలను తెలుసుకోవడమే కాకుండా అక్కడి కక్కడే కొన్ని సమస్యలను పరిష్కరించారు. మరికొన్ని సమస్యలను గుంటూరు ప్రాంతీయ కార్యాలయానికి పంపించారు. నిధి ఆప్కే నికట్ కార్యక్రమం ప్రతి నెల 27వ తేదీన నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమం నిర్వాహణకు అనుమతించిన ఎస్ఎస్ఎల్ టెక్స్‌టైల్స్ యాజమాన్యం, జనరల్ మేనేజర్ డీ శ్రీనివాసరావు, హెచ్‌ఆర్ మేనేజర్ రత్నానికి ధన్యవాదాలు తెలిపారు.

సరుకుల పంపిణీలో పారదర్శకత అవసరం

యద్దనపూడి: ప్రతినెల లబ్ధిదారులకు ఇస్తున్న రేషన్ సరుకులను పారదర్శకంగా పంపిణీ చేయాలని తహసీల్దారు వెంకటరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో రేషన్‌షాపు డీలర్లకు, ఎండీయూ వాహనదారులతో సమావేశం నిర్వహించారు. ప్రతి నెల 1 నుంచి 15వ తేదీ వరకు సరుకులు పంపిణీ చేయాలన్నారు. గ్రామంలో ఏ వీధికి, ఏ సమయానికి ఎండీయూ వాహనం వస్తుందోనన్న సమాచారాన్ని వలంటీర్ల ద్వారా లబ్ధిదారులకు తెలియజేసి సరుకులు అందజేయాలన్నారు. అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఆర్ఐ విష్ణు, వీఆర్వోలు, పాల్గొన్నారు.

నాటికలతో సమాజంలో మార్పు



ప్రేమతో నాన్న నాటికలో ఒక సన్నివేశం

పర్చూరు (చినగంజాం): నాటికలు సమాజాన్ని మారుస్తాయని పలువురు వక్తలు అన్నారు. కళాకారులకు గ్రామాల్లో మంచి ఆదరణ లభిస్తుందని ఇక్కడికి వచ్చిన ప్రేక్షకులే దానికి నిదర్శనమని వారన్నారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పర్చూరు మండలం వీరన్నపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న 7వ జాతీయ స్థాయి ఆహ్వాన నాటిక పోటీలను తిలకించేందుకు పెద్దఎత్తున ప్రేక్షకులు తరలి వచ్చారు. ప్రత్యేక ఆహ్వానితులచే జ్యోతి ప్రజ్వలన, నటరాజ పూజలు అనంతరం నాటిక పోటీలను ప్రారంభించారు. సాయి ఆర్ట్స్ కొలకలూరు వారి ప్రేమతో నాన్న నాటిక ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. తదనంతరం ప్రదర్శించిన రసఝరి, పొన్నూరు వారి గుర్తు తెలియని శవం నాటిక కూడా ప్రేక్షకులను మరింతగా ఆకట్టుకుందని నిర్వాహకులు చిట్టినేని సాయిబాబు, కొల్లా శ్రీనివాసరావు తదితరులు అన్నారు.

పారిశ్రామికవేత్తల సమావేశం నేడు

చీరాల అర్బన్: చీరాల ఆర్టీసీ డిపో పరిధిలోని వేటపాలెం, ఇంకొల్లు బస్ స్టేషన్ల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాల్లో వ్యాపార నిమిత్తం 15 సంవత్సరాల పాటు స్థలం లీజు విషయమై ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో మంగళవారం సాయంత్రం 5 గంటలకు సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ జే శ్యామల సోమవారం ఒక ప్రటనలో తెలిపారు. కార్యక్రమానికి బాపట్ల జిల్లా ప్రజా రవాణాధికారి వైవీకే రెడ్డి హాజరవుతారన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో మజ్జిగ పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న రోటరీ సభ్యులు

పర్చూరు (చినగంజాం): రోహిణి కార్తె వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని పర్చూరు వైస్ ఎంపీపీ కోటి ప్రసన్న ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం మజ్జిగ పంపిణీ చేశారు. తన సొంత నిధులతో మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు, దాతలు ముందుకు వచ్చి ఎక్కువ రోజులు కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. ఇందులో భాగంగా ఆమె ఆసుపత్రిలో రోగులకు, వైద్య పరీక్షల కోసం వచ్చిన రోగులకు మజ్జిగ, పండ్లు స్వయంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గురు మహేశ్వరరెడ్డి, కోటి శ్రీనివాసరావు, రోటరీ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు, కార్యదర్శి పంబి సదానందరెడ్డి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కారంచేడు నుంచి పర్చూరుకు ర్యాలీ రేపు

కారంచేడు: మండల కేంద్రమైన కారంచేడు కాలువ సెంటర్ నుంచి పర్చూరు బొమ్మల సెంటర్ వరకు బుధవారం సాయంత్రం 3గంటలకు బైక్ ర్యాలీ చేయనున్నట్లు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు తెలిపారు. సుమారు 500 బైక్‌లతో నిర్వహించే భారీ ర్యాలీలో వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు రాజధానుల్లో ఒకటైన అమరావతిలో పేదల ఇళ్ల స్థలాలను శ్మశానాలతో పోల్చి పేదలను దారుణంగా అవమానించినందుకు నిరసనగా ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. అలాగే ఈ నెల 30వ తేదీ నాటికి సీఎం వైస్ జగన్ మోహన్ రెడ్డి నాలుగేళ్ల పాలన పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, జగనన్న సుపరిపాలన, ఆయన సాధించిన విజయాలను ప్రజలకు చాటిచెప్పే కార్యక్రమం ఉంటుదన్నారు. పైకార్యక్రమాన్ని విజయవంతం చేసేలా పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఎంపీపీ కోరారు.

రెజ్లర్లకు అవమానం బాధాకరం



రెజ్లర్లకు సంఘీభావం తెలుపుతున్న క్రీడాకారులు

చీరాల రూరల్: అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చిన రెజ్లర్లను అవమానించడం దేశాన్ని అవమానించడమేనని పలువురు క్రీడాకారులు పేర్కొన్నారు. న్యాయం చేయాలని కోరుతూ ఢిల్లీలోని కొత్త పార్లమెంట్ భవనం ముందు శాంతియుతంగా నిరసన తెలుపుకుంటున్న రెజ్లర్ల పోలీసులతో ఈడ్చిపారేయడాన్ని నిరసిస్తూ చీరాలలోని వివిధ రకాల క్రీడాకారులు సోమవారం రాత్రి స్థానిక మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో రెజ్లర్లకు మద్దతుగా సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులు మాట్లాడుతూ రెజ్లర్ల సంఘ జాతీయ అధ్యక్షుడు మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించడాన్ని తప్పుపట్టారు. తక్షణమే రెజ్లర్ల సంఘం అధ్యక్షుడిని అరెస్టు చేసి క్రీడాకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు.

పర్యావరణ రక్షణతో అందరికీ ఆరోగ్యం



ప్రతిజ్ఞ చేయిస్తున్న బీట్ ఆఫీసర్ రమేష్

మార్టూరు: పర్యావరణ పరిరక్షణతో ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందడంతో పాటు జీవన ప్రమాణాన్ని పెంచుకోగలుగుతామని అటవీ శాఖ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కే రమేష్ అన్నారు. మండల కేంద్రం మార్టూరు ఉపాధిహామీ కూలీలతో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యావరణ పరిరక్షణ కోసం పిలుపునిచ్చిన ఏడు అంశాలపై ఉపాధి హామీ కూలీలతో ప్రతిజ్ఞ చేయించాడు. చీరాల రేంజ్ కూకట్లపల్లి బీట్ పరిధిలోని వరుసగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రమేష్ తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ఏ శ్రీనివాస్, ఏపీఓ లక్ష్మీనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ కిరణ్‌కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆమంచి చొరవతో ఆర్టీసీ బస్సు సౌకర్యం

యద్దనపూడి: గడపకు గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పూనూరు, గన్నవరం గ్రామాల ప్రజలు గుంటూరు వెళ్లేందుకు బస్సు సౌకర్యం కల్పించాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన విషయాన్ని ఆర్టీసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో సోమవారం నుంచి గుంటూరు నుంచి పర్చూరు మీదుగా పూనూరు, గన్నవరం, యద్దనపూడి, జాగర్లమూడి మీదుగా ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేశారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఆమంచికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు జ్ఞాపిక, ప్రశంస పత్రాలు అందజేత

పర్చూరు (చినగంజాం): రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో మండలంలోని 12 ఉన్నత పాఠశాలల్లో పదో తరగతిలో మెరిట్ సాధించిన విద్యార్థులకు జ్ఞాపిక, ప్రశంస పత్రాలను సోమవారం ఎంఈవో డీ నాగేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు అధ్యక్షత వహించిన క్లబ్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ భవిష్యత్‌లో కూడా విద్యలో మరింత రాణించాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి పంబి సదానందరెడ్డి, ప్రసాద్, కొల్లా నరేంద్ర కుమార్, పీ ఉదయభాస్కర్, కాసా అశోక్ కుమార్, పీ చంద్రం, పీ వెంకన్న, కే ఆంజనేయులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్‌తో మరిన్ని సేవలు



వృద్ధుడిని పరీక్షిస్తున్న వైద్యుడు

బల్లికురవ: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్యం గ్రామాల్లో మంచాల్లో ఉన్న వృద్ధులు, చిన్నారులకు ఓ వరమని గుంటుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి అమీజ్ అహమ్మద్ అన్నారు. సోమవారం అంబడిపూడి గ్రామంలో వృద్ధులు, చిన్నారులను ఇంటింటికి వెళ్లి పరీక్షించారు. వేసవి ఎండల దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యాధికారి వివరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.